సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 16 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 20.04.2025 |
|---|---|---|---|---|



ప్రణాళికాబద్ధంగా

## యాసంగి కొనుగోళ్లు

- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్

యాసంగి పంటల కొనుగోలుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి ఆయన పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి. ఎస్ చౌహాన్‌తో కలిసి సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వడ్ల కొనుగోళ్లను కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

2 లో



4

రైతులు ఎవరూ

## అధైర్యపడొద్దు

- తడిసిన ప్రతి ధాన్యం గింజను కొంటాం
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

కాంగ్రెస్ వచ్చింది..

## కరువు తెచ్చింది

- తులం బంగారం.. పెన్షన్ల పెంపు ఏమైంది
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
- ఎల్కతుర్తిలో ఏర్పాట్ల పరిశీలన

3 లో





జిల్లా కోర్టులో వసతుల

## కల్పనకు కృషి

5

- హైకోర్టు జడ్జి అనిల్ కుమార్





భూ భారతి..

## చారిత్రాత్మక చట్టం

5

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం



మహిళా హక్కులను

## హరిస్తున్న బీజేపీ

5

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి

General News



# ప్రణాళికాబద్ధంగా యాసంగి కొనుగోళ్లు

- ధాన్యం కొనుగోళ్లను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలి
- తాలు, తరుగు పేరిట కోతలు పెట్టవద్దు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :**

యాసంగి పంటల కొనుగోలుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి ఆయన పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్ చౌహాన్‌తో కలిసి సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జనగామ నుంచి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందన్నారు. వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్‌లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో ఎటువంటి కోతలు విధించకుండా చూడాలన్నారు.



## సన్న బియ్యం పథకం సక్సెస్

మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టిందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యతపై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా తాగునీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సరస్వతి, సివిల్ సప్లై డీఎం హతీరామ్, మార్కెటింగ్, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.






## రన్ ఫర్ జీసస్..



జనగామలో ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించగా.. జనగామ టౌన్, మండల పాస్టర్స్, యూత్, అన్ని సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ర్యాలీ ఆద్యంతం యువకుల నృత్యాలు చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.

- మన చౌరాస్తా, జనగామ

## ఓ కాలమ్..




ఆహా.. ఇదొక అద్భుతమైన నవల. నేను ఏ పుస్తకమైనా మొదలుపెట్టడమే కానీ.. పూర్తిచేయడం చాలా అరుదు. కానీ 'చివరి గుడిసె' పుస్తకాన్ని తెరిచి మొదటి పేజీ చదవడం ప్రారంభిస్తే... మిగతా పేజీలను తానంతటా అదే చదివించుకున్నది. ఆధ్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఇందులోని కథ చివరగా విషాదభరితంగా ముగుస్తుంది. 1940లో అగ్రవర్ణాల అధిపత్యం కింద నలిగిపోయిన నిమ్నవర్గాల జీవితాలను రచయిత కేశవరెడ్డి మన కళ్ల ముందుంచాడు. ఎలుకలు, ఉడుతలు పట్టుకుని పొట్టపోసుకునే యానాది జాతికి చెందిన ఓ తండ్రీకొడుకుల విషాద గాథనే 'చివరి గుడిసె' కథనం. పుట్టుక నుంచే నేరస్తులుగా ముద్ర పడిన యానాదోళ్ల జీవితాలు భూస్వామ్య వ్యవస్థలో చిధ్రమైన తీరును వివరిస్తూనే రచయిత ప్రకృతిని తనదైన శైలీలో చూపించాడు. ఊరు చివరన ఉన్న గుడిసెలన్నీ ఖాళీయై యానాదోల్లు అడవిబాట పడితే... మిగిలిన ఒకానొక్క గుడిసెలో బతుకీడుస్తున్న తండ్రీకొడుకుల జీవితం ఓ దొర కోపానికి ఎలా బలైందనేది ఈ కథ సారాంశం. కథను వివరించే క్రమంలో కేశవరెడ్డి గారు వాడిన పదాలు, వ్యాక్యాలు, బాషా అద్భుతం. పుస్తకం చదువుతున్నంత సేపు కథలోని సన్నివేశంలో మనం లీనం కాకుండా ఉండలేం. సూర్యుడు తూర్పు కొండలపై ప్రత్యక్షమవ్వడం, పడమటి కొండల నుంచి జారుకోవడం, చింతచెట్టు, నీలి ఆకాశం, గుడిసె సందుల్లోంచి కనిపించే నక్షత్రాలు, మేఘాలను చీల్చుతూ నేలను తాకే కిరణాలు వంటి ఆబ్జెక్టులను రచయిత ఎంతో బాగా ఉపయోగించారు. దొరోడి పొలంలో పట్టుకొచ్చిన ఎలుకలు, కావలి వాడు ఇచ్చిన దుత్త కల్లును చూసి తండ్రీకొడుకులు గెంతులేస్తారు. రాజభోజనం దక్కినట్లుగా సంతోషపడతారు. కల్లు తాగి కడుపు నిండా అన్నం తిని 24 గంటలు గడవక ముందే దొర మోపిన దొంగతనానికి వారి జీవితం కుదేలైన తీరును చూస్తే పాఠకుడి కళ్లల్లో గంగమ్మ సుడులు తిరగడం ఖాయం. బాధామయం, భయావహమైన 'చివరి గుడిసె' మొదటి నుంచి కడ వరకు రసవత్తరమే..



- బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్
జనగామ, సెల్: 7416250849

General News



# కాంగ్రెస్ వచ్చింది.. కరువు తెచ్చింది

- వారివి 420 హామీలు
- తులం బంగారం.. పెన్షన్ల పెంపు ఏమైంది
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
- ఎల్కతుర్తిలో ఏర్పాట్ల పరిశీలన



**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలలకే తెలంగాణ ప్రజలకు కరువు కష్టాలు మొదలైందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శనివారం ఎల్కతుర్తిలో జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర ఏర్పాటుతో గులాబీ జెండా చరిత్రలో నిలిచిపోయిందని, ఆ గులాబీ జెండా స్థాపించి 25 వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పల్లె పల్లె కదిలి లక్షలాదిగా ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు రెడీ అవుతున్నారన్నారు. వచ్చిన జనాన్ని చూసి మోసపూరితమైన హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ గుండెలో దడ పుట్టేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 10 సంవత్సరాలు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చేసి రైతుల కండల్లో ఆనందాలు నింపాడన్నారు. రైతులకు రైతు భరోసా, రైతు భీమా, వృద్ధులు, వితంతు, వికలాంగులకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేశారని తెలిపారు. మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నుంచి మూడు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండే విధంగా రైతులకు కాలువలు, లిఫ్టుల ద్వారా నీరు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్ర బడ్జెట్ ను రూ.50 కోట్ల బడ్జెట్ నుంచి రూ.3 లక్షల కోట్లు బడ్జెట్ అయ్యే విధంగా కృషి చేశారని, ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే విధంగా కేసీఆర్, కేటీఆర్ తీర్చిదిద్దినారని తెలిపారు. మోసపూరితమైన 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ పై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా సాయంత్రం ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, కంటెస్టెంట్ ఎమ్మెల్సీ ఏనుగు రాకేష్ రెడ్డి తదితరులు కూడా సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రాంతాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవా రెడ్డి, ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్ చింతల సదానందం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ మల్లన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కడారి రాజు, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, హుజరాబాద్ మార్కెట్ డైరెక్టర్ తంగడ మహేందర్, రైల్వే బోర్డ్ మెంబర్ వెలుతురు స్వామి, యూత్ అధ్యక్షులు మైపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, యూత్ నాయకులు టింకు బొంకూరి కార్తీక్, వాటి భగవాన్ గౌడ్ పాల్గొన్నారు.

# అంగన్ వాడీల్లో'పోషణ పక్షం'

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలోని పలు మండలాల్లో పోషణ పక్షం కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. శనివారం రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ అంగన్‌డీలో జరిగిన పోషణ పక్షం ప్రోగ్రామ్‌లో సెక్టర్ సూపర్ వైజర్ సరస్వతి హాజరై మాట్లాడుతూ పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలు వయసును బట్టి ఆహారపు పరిమాణాన్ని పెంచినప్పుడే పిల్లల్లో ఎదుగుదల పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో తల్లులు, అంగన్‌డీ టీచర్లు ఋష్యేంద్ర, రేణుక, వెంకటమ్మ పాల్గొన్నారు. అలాగే జనగామ మండలం గానుగుపహాడ్ అంగన్‌వాడీ వన్ సెంటర్ లో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా కూరగాయలు, పండ్లలో లభించే పోషకాలపై వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ మహేష్, ఏఎన్ఎం శారద, వీటీ శ్రీదేవి, ఆశ వర్కర్ గుర్రం ఇందిర తదితరులు పాల్గొన్నారు.






# కార్పొరేట్ కాలేజీల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేట్ జూనియర్ కళాశాల యజమానుల నుంచి 2025-26 సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగుల విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎంసెట్ శిక్షణ అందించేందుకు ఎంపిక దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి బి. విక్రమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల జూనియర్ కళాశాల యజమానులు ఈ పాస్ వెబ్ సైట్ ద్వారా ఈ నెల 17 నుంచి 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ప్రతితో పాటు కళాశాల ధ్రువపత్రాల వివరాలను జత చేసి, ఐడీఓసి బిల్డింగ్‌లోని మొదటి అంతస్తులోని రూమ్ నంబరు ఎఫ్25లో అందించాలని విజ్ఞప్తి చేశారు. మే 5 నాటి నుంచి ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు.

# కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి




**జనగామ, మన చౌరాస్తా :** రైతులు ఆయా గ్రామాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని లింగాలఘణపురం, బచ్చన్నపేట, రఘునాథపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చిటకోడూర్ గ్రామానికి సంబంధించి ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం తెస్తున్నారని తెలిపారు. కానీ ఇప్పటికే ఆయా గ్రామాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులు తమ గ్రామ సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.



# సీనియర్ జర్నలిస్టుకు ఎమ్మెల్యేల పరామర్శ

**లింఘాలఘణపురం, మన చౌరాస్తా :** జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం కిష్టగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రజ్యోతి న్యూస్ స్టేట్ బ్యూరో మోర్తాల నర్సింగరావు తండ్రి మోర్తాల సోమాజి శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్య శనివారం కిష్టగూడెంకు చేరుకొని నర్సింగరావును పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సైతం కిష్టగూడెంకు వెళ్లి సోమాజి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.



Local News



# డాక్టర్లు నిబద్ధతతో పనిచేయాలి

## జనగామ ఎమ్మెల్యే పల్లా



**జనగామ, మన చౌరాస్తా :** సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమైనది.. డాక్టర్లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, నాణ్యమైన వైద్యం అందించడంలో నిబద్ధతతో పనిచేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనగామ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేశ్వర్ రెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు చేపట్టిన సభ్యులు వైద్య సేవల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

### కనిపించే దేవుళ్లు వైద్యులు : కొమ్మూరి

ధనవంతుడి నుంచి కడు పేదరికం వరకు అందరినీ సమదృష్టితో చూసే ఎక్కైక వ్యక్తి వైద్యుడు మాత్రమేనని, వారు కనిపించే దేవుళ్లని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి భ్రమరాంబ కన్వెన్షన్ హాల్ జరిగిన ఐఎంఏ జనగామ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి తెలంగాణ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ఐఎంఏ జనగామ జిల్లా అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జనగామ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు, జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ అత్యంత సురక్షితమైంది




**జనగామ, మన చౌరాస్తా :** మార్కెట్‌లో ఉన్న అన్ని నెట్‌వర్క్‌ల కన్నా బీఎస్ఎన్ఎల్ ఎంతో సురక్షితమైందని బీఎస్ఎన్ఎల్ ఏజీఎం దయాకర్ అన్నారు. శనివారం జనగామ జిల్లా పరిధిలోని వినియోగదారులకు, జనగామ బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్ఛేంజ్ ఆవరణలో వినియోగదారుల సర్వీస్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏజీఎం ప్రారంభించి మాట్లాడారు. బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న వివిధ సేవలపై వినియోగదారులకు అవగాహనతో పాటు, సిగ్నల్, ఇంటర్నెట్, వాయిస్ తదితర సేవలపై జనగామ జిల్లా పరిధిలో గల వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వినియోగదారుల నుంచి ఫిర్యాదులు, సలహాలు తీసుకున్నారు. ఎఫ్.టి.టి.హెచ్ ఇంటర్నెట్ సేవల గురించి ఎస్ డి ఇ చంద్రగిరి ప్రసాద్, మొబైల్ సిగ్నల్స్, సిమ్ కార్డ్ సమస్యలపై రాంప్రసాద్, షఫీక్, ఫైబర్ సంబంధిత వివరాలకు శ్రీహరి వివరించారు. కేవలం రూ.2,360లకే 6 నెలల ఇంటర్నెట్, ఉచిత లాండ్ లైన్ ఫోన్ సర్వీస్ ఇస్తున్నామని, ప్రతి టవర్ ని ఇప్పుడు 4G లో అప్గ్రేడ్ చేశామని, మీ ఆన్లైన్ లావాదేవీలకు, డేటా సెక్యూరిటీ చాలా పటిష్టంగా ఉంటుందని దయాకర్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఎలేందర్, రామచందర్, శరత్, రమేష్, శ్రీనివాస్, కిరణ్, ఉప్పలయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సక్సెస్ చేయండి

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** ఈ నెల 21న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బృందవన్ గార్డెన్‌లో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు హాజరై సక్సెస్ చేయాలని బీఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు నవీన్ నాయక్ కోరారు. బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నిర్వాహణలో జరుగుతున్న ఈ మేళాకు 10 ఎంఎన్‌సీ కంపెనీలు, వివిధ 100 కంపెనీల్లో సుమారు 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బిటెక్, ఫార్మసీ, డిప్లమో అర్హత గల 18 సంవత్సరాలు పైబడిన యువతీ, యువకులు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో యువజన నాయకులు పానుగంటి కృష్ణ, జోగు కిరణ్, సామ్రాట్, అరుణ్, దేవారాజు పాల్గొన్నారు.

# దడువాయి కుటుంబానికి పరామర్శ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో దడువాయిగా పనిచేస్తున్న జూకంటి మనీష్ (32) కరెంట్ షాక్‌తో మరణించారు. విషయం తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ శనివారం మనీష్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శివరాజ్ వెంట ఏఎంసీ సూపర్ వైజర్ శ్రీనివాస్, దడువాయి సోమయ్య, జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, నాయకులు బూరెల్లి సిద్ధులు, శ్రీశైలం, మల్లేష్, రాజు, సంపత్ ఉన్నారు.



# ఈ నామ్ కోసం అదనపు కలెక్టర్‌కు వినతి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ వ్యవసాయ మార్కెట్లో పూర్తి స్థాయిలో ఈనామ్ అమలు చేసి అన్ని రకాల ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా చందునాయక్ మాట్లాడుతూ 2016లో ఈనామ్ ప్రారంభమైన నాటి నుంచి జనగామ మార్కెట్ లో అమలు చేస్తున్నామని చెబుతున్నారు తప్ప ఆచరణలో చూపడం లేదన్నారు. తద్వారా జీరో దందాలతో మార్కెట్ సెస్‌కు గండిపడుతుందన్నారు. మార్కెట్లో పల్లికాయలు 6 వేల బస్తాలు కొనుగోలు చేస్తే ప్రతి బస్తాపై మార్కెట్ అధికారులు పాలకవర్గం అక్రమ వసూలు చేసి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు.

wanted
విలేకరులు కావలెను
మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.
manachourasta@gmail.com
8555800812 9676400812
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..
మన చౌరాస్తా
The Complete News way



# రైతులు అధైర్యపడద్దు

- **తడిసిన ప్రతి ధాన్యం గింజను కొంటాం**
- **జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందరాదని, తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ భరోసా ఇచ్చారు. శనివారం రఘునాథపల్లి మండలంలోని కోమల్లలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, రైతుల చిరునామా, ఫోన్ నంబరులను సరైన విధంగా నమోదు చేయాలని, అధిక సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, అకాల వర్షాల దృష్ట్యా వాతావరణానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, తడిసిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని చెప్పారు. జిల్లాలో రా రైస్ మిల్లులు 42, బాయిల్డ్ రైస్ మిల్లులు 18తో మొత్తంగా 60 రైస్ మిల్లులు ఉన్నాయన్నారు. ధాన్యంపై ఎవరూ కూడా కోతలు పెట్టకూడదని, మిల్లుల్లో హమాలీలను అధిక సంఖ్యలో నియమించుకొని ధాన్యం బస్తాలను త్వరగా అన్ లోడింగ్ చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు సూచనలు ఇస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తనిఖీ చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లై అధికారి సరస్వతి, డీఏం హతీరామ్ ఉన్నారు.

# భూ భారతి.. చారిత్రాత్మక చట్టం

- **స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 'భూ భారతి' చారిత్రాత్మక చట్టమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం పైన అవగాహన సదస్సుకు కడియంతో పాటు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు. ధరణి కంటే అత్యంత ఉత్తమమైన పోర్టల్ అని పేర్కొన్నారు. దాదాపు 10 లక్ష ల సాధాబైనామ దరఖాస్తులను పరిష్కరించడానికి భూ భారతి ద్వారా మంచి అవకాశం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ పరిపాలన అధికారి వస్తారని , భూ భారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఏర్పడిందని.. ఇలా రెవెన్యూ వ్యవస్థను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందన్నారు. అవగాహన సదస్సులో రైతులు తెలియజేసే సలహాలు, సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవలన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు . భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందన్నారు. భూమి సర్వే నెంబర్, సరిహద్దులు, పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి మున్ముందు భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావణ్య, మండల తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో వసతుల కల్పనకు కృషి చేస్తాం

- **హైకోర్టు జడ్జి జె.అనిల్ కుమార్**



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కోర్టులో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని హైకోర్టు జడ్జి జె.అనిల్ కుమార్ తెలిపారు. శనివారం జనగామకు వచ్చిన ఆయనకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టులో న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తేగా జిల్లా జడ్జి డి.రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో ఉన్న గుమస్తా సంఘ భవనం, ఈ సేవ, మహిళా బార్ అసోసియేషన్, లాకర్ రూమ్ లను పరిశీలించారు. ప్రధాన రహదారి పై కోర్టు భవనం ఉండడంతో న్యాయవాదులు, కక్షిదారులు టిఫిన్, భోజనం సౌకర్యాలతో పాటు జిరాక్స్ కు కూడా రోడ్ దాటి వెళ్లాల్సి వస్తుందని, తద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని నివేదించారు. అత్యవసర వసతులు కావడం వలన జిల్లా కోర్టు ఆవరణలోనే ఏర్పాటు చేస్తే ప్రమాదాలను నివారించ గలుగుతామన్నారు. అనంతరం క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు హైకోర్ట్ జడ్జి సూచించగా, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కోర్టులోని బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదులతో సమావేశమయ్యారు. కొత్తగా ఏర్పడిన బార్ అసోసియేషన్ సభ్యులు హైకోర్టు జడ్జిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కోర్టు ఆవరణలో హైకోర్ట్ జడ్జి, జిల్లా జడ్జి, ఇతర జడ్జిలు, న్యాయవాదులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, తహసీల్దార్ హుస్సేన్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.హరిప్రసాద్ యాదవ్, జనరల్ సెక్రెటరీ పి.రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు శ్రీరామ్ శ్రీనివాస్, ఎం జాన్ రెడ్డి, ఎన్.రామ్మోహన్ రెడ్డి, బార్ అసోసియేషన్ మహిళా సెక్రటరీ సునీత రాణి, చీఫ్ లీగల్ ఎయిర్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్, ఇతర న్యాయవాదులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




# మహిళా హక్కులను హరిస్తున్న బీజేపీ

- **ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి**

**జనగామ, మన చౌరాస్తా :** బీజేపీ పాలనలో మహిళల హక్కులు హరించబడ్డాయని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి ఆరోపించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూలే అంబేద్కర్ యాదిలో మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర సిద్దిపేట జిల్లా నుంచి జనగామ జిల్లా కేంద్రం చేరుకోగా ఐద్వా జనగామ జిల్లా కమిటీ బృందం బస్టాండ్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నెహ్రూ పార్క్ సెంటర్‌లో ఇర్ర అహల్య అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, అధ్యక్షురాలు అరుణ జ్యోతి మాట్లాడారు. మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులు బీజేపీ పాలనలో హరించబడుతున్నాయన్నారు. రాజ్యాంగంలో స్త్రీ, పురుషులకు సమాన హక్కులు కల్పించబడ్డా.. అసమానతలు ఇంకా తగ్గడం లేదన్నారు. ప్రధాని మోడీ 'బేటి బచావో.. బేటి పడావో..' అని అంటారు కానీ మహిళలపై జరుగుతున్న దాడులు, హింస, అత్యాచారాలను మాత్రం అడ్డుకోవడం లేదన్నారు. జనగామ గడ్డపై పుట్టిన చిట్యాల ఐలమ్మ పోరాట పోరాట స్ఫూర్తితో నేటి మహిళలు మహిళా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవేటి సరళ, ఆశాలత, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాయి లీల, జిల్లా కార్యదర్శి ఎండి షబానా, జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవానీ, పట్టణ అధ్యక్షుచ, కార్యదర్శులు పి.కళ్యాణి, బి.రమ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉద్యమించాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** హక్కుల సాధన కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళా హక్కుల పరిరక్షణ బస్సు యాత్ర చేపట్టారు. ఈ యాత్ర శనివారం చేర్యాల పట్టణ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రజాసంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. యాత్ర బృందం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. అనంతరం మల్లు లక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగంలో స్త్రీ, పురుషులకు సమాన హక్కులు కల్పించినప్పటికీ మహిళలపై అసమానత్వం కొనసాగుతుందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో ఇంకా స్త్రీలు వెనుకబడి ఉన్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అశాలత, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాయి లీల, సిద్దిపేట జిల్లా కార్యదర్శి అత్తిని శారద, జిల్లా కమిటీ సభ్యురాలు బద్దిపడగ పరమేశ్వరి, శోభ, బండకింది సరిత, మనస్విని, తాడూరు శోభ, తాడురి కవిత, చంద్ర కళ, జ్యోతి, చంద్రకళ, కనకలక్ష్మి, కనకావ్వ, లావణ్య, లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు నక్కల యాదవ రెడ్డి,శెట్టిపల్లీ సత్తిరెడ్డి ,కొంగరి వెంకట్ మావో, అరుణ్ కుమార్, తాడురి రవీందర్ ,రాళ్లబండి నాగరాజ, ఎర్రబోస్ అశోక్, మల్లేశం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# అనుష్క, ప్రభాస్
# జంట బొమ్మలు

ప్రభాస్,- అనుష్క ఈ జంట పలు సినిమాలలో నటించి బెస్ట్ పెయిర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. వారు సినిమాలలోనే కాదు నిజ జీవితంలోను జట్టు కడితే చూడాలని ఎంతో మంది ఫ్యాన్స్ అనుకుంటున్నారు. కొన్నాళ్లుగా వారిద్దరి రిలేషన్ గురించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. వారిద్దరు ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి పీటలు కూడా ఎక్కబోతున్నారని ప్రచారం జరిగింది. అంతేకాదు ఇటీవలే ఏఐతో వీరిద్దరి పెళ్లి ఫొటోలను క్రియేట్ చేయడంతోపాటు- వారికి పిల్లలు కూడా ఉన్నట్లు సృష్టించారు. ఇలా ప్రభాస్ అనుష్కలకి సంబంధించి నెట్టింట ఏదో ఒక ప్రచారం నడుస్తూనే ఉంటుంది. అయితే తాజాగా ప్రభాస్, అనుష్క క్లోజ్ ఫొటోలని తెగ వైరల్ చేస్తున్నారు. ఇందులో ప్రభాస్ , అనుష్క హగ్ చేసుకున్నట్టుగా ఉంది. ఏఐ సాయంతో ఈ ఫొటోలని రూపొందించినట్టు చెబుతున్నారు. ఇది చూసిన నెటిజన్స్.. ఎందుకు రా ఇలా తయారయ్యారు. ఫేక్ ఫొటోలని క్రియేట్ చేసినందుకు అభిమానులు మండిపడుతున్నారు. ఏది ఏమైన ఈ పిక్స్ మాత్రం సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక ఇప్పటికే ఎన్నోసార్లు డార్లింగ్ పెళ్లి గురించిన చర్చ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. గత పదేళ్లుగా ప్రభాస్ పెళ్లి గురించి ఏదోక వార్త వస్తూనే ఉంది. ప్రభాస్, అనుష్క జోడి తెలుగు చిత్రపరిశ్రమలో సూపర్ హిట్. వీరిద్దరు కలిసి మిర్చి, బాహుబలి చిత్రాలలో నటించి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. త్వరలో ప్రభాస్ స్పిరిట్ అనే చిత్రం చేయనున్నాడు. ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఇందులో కూడా అనుష్కని హీరోయిన్‌గా తీసుకున్నట్టు టాక్ నడుస్తుంది. ఇటీవల అనుష్క సోలో హీరోయిన్‌గా సినిమాలు చేస్తుంది. ఇప్పుడు ప్రభాస్‌తో జత కట్టేందుకు సిద్ధమైనట్టు- తెలుస్తుంది.

